విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 02, ఆగస్టు 2023

ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తాం

విశాలాంధ్ర - కూడేరు : ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం కొన సాగిస్తామని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి అన్నారు. మంగళవారం కూడేరు లోని ఎమ్మార్వో కార్యాలయము ముందు సీపీఐ ఆధ్వ ర్యంలో కమ్మూరు వద్ద ఉన్న అగ్రిగోల్డ్ లో గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని వారందరికీ ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఇల్లు లేని నిరుపేదలు అందరూ కూడేరు మండలంలోని బ్రాహ్మణపల్లి రెవెన్యూ పొలంలోని సర్వే నెంబర్ 11లో గుడిసెలు వేసుకొని ఉంటే రెవెన్యూ అధికారులు తొలగించడం బాధాకరమన్నారు. కూడేరు మండలంలో అనేక ప్రభుత్వ భూములు అక్రమణలకు గురవుతుంటే రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. పేదవారు ఇంటి కోసం గుడిసె వేసుకుంటే ఆగమేఘాల మీద రెవెన్యూ అధికారులు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. పేదవారి అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు సీపీఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహి స్తామని అధికారులను ప్రభు త్వాన్ని హెచ్చరించారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాహసిల్దార్ కు అందజే శారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెరుగుసంగప్ప, సీపీఐ తాలూకా కార్య దర్శి మల్లికార్జున,సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పార్వతీ. ప్రసాద్.సిపిఐ.మండల కార్యదర్శి నారాయణమ్మ, ఉరవకొండ మండల కార్యదర్శి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెన్నరాయుడు, వజ్రకరూర్ మండల కార్యదర్శి సుల్తాన్, రైతు సంఘం నాయకులు రమణ, సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్ల రాయుడు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి నారాయణప్ప, రైతు సంఘం మండల నాయకులు ప్రసాద్, వెంకటేష్, ధనరాజ్, ఖాసిం,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల పాటించని నారాయణ విద్యాసంస్థలు

విశాలాంధ్ర - ఎస్టీయూపీ : ప్రభుత్వ నిబంధనల గాలికి వదిలేసి నారాయణ విద్యా సంస్థలు కొత్త సమయ పాలన రూపు కల్పన చేశారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయిస్వామి చిరంజీవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ఉదయం 9:00 నుండి సాయం త్రం 4:30గంటల వరకు మాత్ర మే విద్యాసంస్థలు నిర్వహించాలి. ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూవిద్యార్థులను ఒక యంత్రంలాగా తయారు తయారుచేసి ఉదయం 8గంటల నుండి రాత్రి 8:30 గంటల వరకు నిర్వహిస్తున్నారు. జెడ్ఎఫ్,టివి, ఐఐటి, జేఈఈ మెయిన్స్ పేరుతో విద్యార్థుల నుండి లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థులను మానసికంగా క్రీడా మైదానాలు లేకుండా విద్యార్థులకు ఆటలు లేకుండా విద్యార్థులను ఒక యంత్రంలా తయారు చేస్తున్నారు. ఆర్ఐఓ నారాయణ విద్యాసంస్థలపై చర్యలు చేపట్ట లేక పోతే రాజీనామా చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల సమయపాలన అనుసరించను క్రమంలో విద్యాసంస్థల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు.

ఏఐటియుసిలో ఆశావర్కర్ల చేరిక

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం : ఎఐటీయుసి అనుబంధం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి ఆధ్వర్యంలో పలువురు ఆశావర్కర్లు ఎఐటియుసిలో చేరారు. ఉరవకొండ నియోజక వర్గ పరిధిలోని రాకెట్ల,పాల్తూరు ఉరవకొండ,వజ్రకరూరు పీహెచ్ సి ల్లోని 110 మంది ఆశ కార్యకర్తలను ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున వారికి ఎర్ర కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. మల్లికార్జున మాట్లాడుతూ ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలని,ప్రభుత్వ పథకాలు ఆశ కార్యకర్తలకు అమలు చేయాలన్నారు.పనిభారం తగ్గించి టీబి బకాయిలు వెంటనే చెల్లించాలని 2జి సెల్లులు వెనక్కు తీసుకుని ఫైవ్ జి సెల్లులు ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.ఆశా వర్కర్లు వందల మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఆశా వర్కర్లు నరసమ్మ ,మేరి, ఓబులమ్మ, మాధవి, సల్మా, భాను, భారతి, కళ్యాణి, సువర్ణ, మాధవి, ఆనందలక్ష్మి,మాధవి,గౌరీశాంతమ్మ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : అగ్రిగోల్డ్ ఏజెంట్లు,బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు నారాయణ స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 7 న వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధుల తో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ప్రధాన కార్యాలయంలోవిలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1995లో ఏర్పడిన అగ్రిగోల్డ్ కంపెనీ ప్రజల నుంచి నిబంధనలకు విరుద్ధంగా డిపాజిట్లను సేకరించడం జరిగిందని గుర్తు చేశారు.వ్యవసాయ రంగం,ఇతర వ్యాపారాల్లో పెట్టుబడిపెట్టి వచ్చిన లాభాల్లో ఏ ఇతర బ్యాంకులు ఇవ్వనటు వంటి లాభాలను చెల్లిస్తామని నమ్మబలికి ఖాతా దారులను నిలువు నా మోసం చేశారని విరుచుకు పడ్డారు.ఉభయ తెలుగు రాష్ట్రాలు సహా ఇతర రాష్ట్రాల నుంచి డిపాజిట్లు సేకరించడం జరిగిందన్నారు. 2015 నాటికి అగ్రిగోల్డ్ సంస్థ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహించి దివాలా తీసిందని ఏకరువు పెట్టారు.దీంతో లక్షలాది మంది వినియోగదారులు ఏజెంట్లు ఆయా అగ్రిగోల్డ్ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల ఆందోళన ను పరిగణలోకి తీసుకున్న అప్పటి ప్రభుత్వం అగ్రిగోల్డ్ సంస్థ వ్యవహారాన్ని సిబిసిఐడికి అప్పగించిందని దీంతో విచారణ మొదలు పెట్టారన్నారు. అప్పటి ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాను అధికారంలో కి వచ్చిన ఆరు నెలలకే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని ఈ నేపథ్యంలో అగ్రిగోల్డ్ బాధితులు జగన్ మాటలు నమ్మి వైకాపా విజయానికి తోడ్పాటును అందించారని గుర్తు చేశారు.20 వేల వరకు డిపాజిట్ చేసిన వారికి నిర్దిష్ట కాలంలో చెల్లిస్తామని చెప్పడం జరిగిందని అయితే పూర్తి స్థాయిలో అమలు జరిగిన దాఖలాలు లేవన్నారు.సిబిఐ విచారణలో భాగంగా కోర్టుల్లోనూ ,గ్రామ సచివాలయాల్లో బాండ్లను సమర్పించాలన్నారు. 1180 కోట్లు చెల్లిస్తే పూర్తవుతుందని పేర్కొన్నారని ఇప్పటివరకు కేవలం 9 వందల కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. ప్రభుత్వం నుండి 3 వందల కోట్ల రూపాయల స్పష్టత రాలేదని అసహనం వ్యక్తం చేశారు.ఈ విషయం పైన ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆగస్టు 15 లోపు సీఎం జగన్ తన హామీని నెరవేర్చని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బాదితులందరూ అమరావతి రాజధానికి చేరుకొని ఎపి అసెంబ్లీ సహా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.అందులో భాగంగానే ఈ నెల 7 న అగ్రిగోల్డ్ ఏజెంట్లు, వినియోగదారుల సమస్యలపై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నామన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ ఏజెంట్ అండ్ వినియోగదారుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర్,జిల్లా అధ్యక్షుడు నారాయణప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప,మహిళా కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

7న విజయవాడలో జరిగే రైతు గర్జనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఆత్మకూరు : సాగుచేస్తున్న ప్రతి రైతుకు ఏకరాకు రూ" 10వేలుసాగుసాయం రాష్ట్రప్రభుత్వము అందించాలి సనప నీళ్లపాల రామకృష్ణ, ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం అగస్టు 7థలో విజయవాడ రైతుల ధర్నా అంధ్రప్రదేశ్ రైతుసంఘం పిలుపు మేరకు మంగళవారం ఆత్మకూరు మండలకేంద్రంలోని కింద బస్టాండ్ దగ్గర థలో విజయవాడ కరపత్రాలు విడుదల చేశారు. ఏపి కౌలురైతుసంఘము రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సనప నీలపాల రామకృష్ణ, సీపీఐ ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి బండారు శివ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలుగా రాష్ట వ్యవసాయ రంగాన్ని నిట్ట నిలువునా తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి మరీముఖ్యంగా అనంతపురం జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఎందుకంటే జిల్లాలో పంటల బీమా పంట నష్టపరిహారం ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతుకు 2. 45 వేల రూపాయలు ఋణభారంతో ఉన్నారు దేశంలో ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉంది. వీరిలో అత్యధికలు పేదరైతులు కౌలురైతులే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు ఆశాస్రీ యంగా ఉన్నాయి. కనీసం మద్దతు ధరలు కూడా రైతులకు తమ ఉత్పత్తుల అమ్ముకోలేకపోతున్నారు, డా"స్వామినాథన్ కమీషన్ సిఫారసులను ప్రభుత్వాలు అటకెక్కించాయి,అందుకే ధరల స్థిరీకరణ3,000 కోట్ల రూపాయలు కేటాయించాలి, జాతీయ విపత్తుల కింద సంవత్సరానికి ?4,000 కోట్ల రూపాయతో బడ్జెట్లో నిధులు కేటాయించాలని అగస్టు 7వతారీఖున అమరావతి రాజదానికేంద్రములోఈక్రింది డిమాండ్లపై మహధర్నా జరుగుతున్నది. కావునజిల్లా వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు తరలి రావాలని పిలుపు నివ్వడమైనది. పంటపెట్టిన ప్రతి రైతుకు,పంటభీమా,పంటనష్టపరిహారము అందించాలి, తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు సాగు సాయం పెట్టుబడి కింద అందించాలి, రెండు ఎకరాల వరకు సాగు చేస్తున్న ప్రతి రైతుకు 20వేల రూపాయల వరకు పెట్టుబడి సాయం కింద ఇవ్వాలి, రెండు ఎకరాల పైబడిన వారందరికీ ప్రతి ఎకరాకు 10,000 రూపాయలు చొప్పున సాయం అందించాలి, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు(సి2o50) అమలు చేయాలి, రైతులు కౌలు రైతులు అన్ని రకాల పంట రుణాలను రూపాయల వరకు మాఫీ చేయాలి, కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలి. 6)పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చును దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు ఎరువులు దపురుగుమందులు ఉపకరణాలు 90% సబ్సిడీతో అందించాలి, 50 సంవత్సరాలు పైబడిన రైతు, కౌలు రైతులకు ప్రతినెల 10 వేల రూపాయలు పెన్షన్ అందించాలి, విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలని ఆలోచన ఉపసంహరించుకొని ఉచిత విద్యుత్తును కొనసాగించాలి. 9)వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలి, భూ యజమాని ప్రమేయం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి,రైతులకు వర్తింపచేసేపథకాలన్ని అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. రైతు తలారి ఖాసీం, గోపాల్ నాయక్, లక్ష్మీదేవి, వినోద్, మల్లన్న రైతులు తదితరులుపాల్గొన్నారు.

డి.హిరేహాల్ : ఈనెల ఏడవ తేదీన విజయవాడలో జరుగు తున్నటువంటి రైతు గర్జనను జయప్రదం చేయాలని సీపీఐ తాలూకా కార్యదర్శి ఎం. నాగార్జున పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన ఏపీ రైతు సంఘం, సీపీఐ నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులతో రాష్ట్రంలోని రైతాంగం పూర్తి అష్ట కష్టాల్లో ఉన్నటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం స్పందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలనీ, ప్రభుత్వము తెలంగాణ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయల, సాగు సహాయం అందించాలనారు. అదేవిధంగా స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు (సి2o50)అమలు చేయాలి, రైతు, కౌలు రైతులను అన్ని రకాలుగా పంట రుణాలు రెండు లక్షలు వరకు మాఫీ చేయాలనీ, కేరళ ప్రభుత్వం తరహాలో రుణ ఉపశమనం చట్టం తేవా అన్నారు. పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చుల ను దృష్టిలో పెటుకుని అన్ని రకముల విత్తనాలు, ఎరువులు, ఉపకరణాలను 90% సబ్సిడీతో అందించాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన రైతు, కౌలు రైతులకు పింఛన్ సౌకర్యాలు కల్పించాలనీ, వ్యవసాయ పంపు చెట్లకు మోటర్లు బిగించే విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలనీ, కౌలు రైతులకు భూ యజమాని ప్రమేయం లేకుండా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై పరిష్కారం కొరకు విజయవాడలో పెద్ద ఎత్తున రైతు గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నామనీ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం.నాయకులు తిప్పేస్వామి, నరసింహులు, హనుమంతు, అంజి పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన హంతకులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - రాయదుర్గం : మణిపూర్ మహిళలను నగ్నంగా ఊరేగింపు హంతకులను కఠినంగా శిక్షించాలని రాయదుర్గం మంగళవారం పట్టణం లోని వినాయక కూడలి వద్ద ఆగ్రహ జ్వాలలు సిపిఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా కార్యదర్శి ఎం. నాగార్జున, ఏఐఎస్ఎఫ్ అంజి, పార్వతి, ఆయేషా మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళల నగ్న ఊరేగింపు ఈ సంఘటనలకు పాల్పడ్డ హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, గత రెండు నెలల నుంచి రాష్ట్రంలో మహిళలు, గిరిజనులు, దళితులు, మైనారిటీలు, ప్రార్థనా మందిరాలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళప్పగించి చూస్తున్నాయని వామపక్షా నాయకులు విమర్శించారు. మణిపూర్‌లో బిజెపి ప్రభుత్వం అండతో దోపిడీలు, దొమ్మీలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేతగాని తనాన్ని అదునుగా భావించిన దుండగులు రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారానికి పాల్పడ్డారని పేర్కొన్నారు.అడ్డువచ్చిన కుటుంబ సభ్యులను సైతం హతమార్చారని పేర్కొన్నారు. ఇప్పటికే దాదాపు 150మంది ఈ ఘర్షణలో మృతి చెందారని, ఈ సంఘటనలు కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాల కనసన్నల్లోనే జరుగుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళలకు మైనార్టీలకు దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అత్యాచారాలకు పాల్పడిన నిందితులకు సైతం ప్రభుత్వం మద్దతు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. భారత దేశము యొక్క గౌరవానికి భంగం కలిగించే సంఘటనలు జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ప్రధాని మోడీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. తక్షణమే మణిపూర్లో రాష్ట్రపతి పాలన పెట్టాలని అక్కడ నివసిస్తున్న గిరిజనులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరిగిన సంఘటనను భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజలందరూ ఖండించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా సంఘటనలకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు తిప్పే స్వామి, నరసింహులు, దుర్గన్న, దేవరాజు, నాగరాజు, ఏఐఎస్ఎఫ్ అభి, మంజు, సింహాద్రి, మల్లికార్జున, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాయదుర్గం నియోజకవర్గ కార్యదర్శి సుజాత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనకు శాంతి చేకూరాలని ఈనెల 12న శాంతి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. మంగళవారం ఐక్య క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మణిపూర్ రాష్ట్రంలో ఉన్న అశాంతి, భయం ,ఆందోళనలు తొలగిపోవాలని క్రైస్తవుల ఆధ్వర్యంలో ప్రధాన రహదారులు గుండా శాంతి ర్యాలీ టీ షర్ట్ లో మానవహారం మోకాళ్ళ మీద ప్రార్థనలు చేసి మణిపూర్ లో ప్రశాంతంగా ఉండాలని ఏసు ఆశీస్సులు ఉండే విధంగా ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రాజశేఖర్ చౌదరి పెనుమేలు ఐజయ్య జాన్సన్ బాబు పెట్రోల్ బంక్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ముచ్చటించిన జపాన్ ప్రొఫెసర్

విశాలాంధ్ర - జేఎన్టీయూపీ : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో జపాన్ ప్రతినిధుల బృందం రెండవ రోజున విద్యార్థులతో ముచ్చటించారు. అధ్యాపకులతో ఇంటరాక్షన్ సెషన్ ను ఏర్పాటు చేశారు. ప్రొఫెసర్ యుకారి షిరోటా గకుషుయిన్ విశ్వ విద్యాలయం, ప్రొఫెసర్ టెట్సుజీ కుబోయామా, గకుషుయిన్ విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ టకాకో హషిమోటో, చిబా యూనివర్శిటీ ఆఫ్ కామర్స్‌లు జపాన్ లో ఉద్యోగ అవకాశాలు, ప్రోత్సాహకాల గురుంచి వివరించారు. ప్రొఫెసర్ టకాకో హషిమోటో మాట్లాడుతూ..ఐఈఈఈ సభ్యత్వం, వాటి ప్రయోజనం గురుంచి విద్యార్థులకు వివరించారు. ఇంజనీరింగ్ రంగంలో అనేక పరిశోధనలు పొందు పరిచి ఉంటారని, ప్రతి ఒక్క విద్యార్థికి పరిశోధనలకు ఈ మెంబర్షిప్ ఎంతో ఉపయోగం అని అన్నారు. ప్రొఫెసర్ టెట్సుజీ కుబోయామా మాట్లాడుతూ.. జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉంటాయి అని, కన్‌స్ట్రక్షన్, మెషిన్ పార్ట్స్ అండ్ టూల్ ఇండస్ట్రీ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్, షిప్ బిల్డింగ్ అండ్ షిప్ మెషినరీ వంటి మొదలైన రంగాలలో అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన అన్నారు. జపాన్ లో ఉద్యోగం చేయాలనుకునేవారికి స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్ కేటగిరిలో జపాన్ ప్రభుత్వం ప్రత్యేక వీసాలు ఇవ్వనుంది అని కూడా అన్నారు. 2030నాటికి జపాన్‌లో 60 లక్షలకుపైగా ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని, జపనీస్ బాషా నైపుణ్యం అనేది కీలకం అని అన్నారు. కావున విద్యార్థులు వీటి పై దృష్టి సాధించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, డీన్ ఇంటర్నేషనల్ సెల్ డాక్టర్ శ్రీమంత బసు, కలశాల ప్రొఫెసర్ డాక్టర్ బసాబి చక్రబర్తి, కోఆర్డినేటర్ యూ. విజయ లక్ష్మి, బి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర-యాడికి : కుటుంబ సమస్యలతో ఇంటి నుండి పారిపోయి వచ్చిన బాలిక శ్రీ కన్యను రాయల చెరువులోని లీలావతి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కృష్ణవేణి వారి తండ్రికి అప్పగించారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బోంచేరు పల్లి గ్రామానికి చెందిన కురుబ రమణయ్య కుమార్తె శ్రీ కన్య కుటుంబ సమస్యలతో 20 రోజుల క్రితం ఇంటిని వదిలి వచ్చేసింది. లీలావతి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కృష్ణవేణి బాలికను చేర దీసి వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించారు. ఆశ్రమంలో ఉంటున్న బాలికను తీసుకు వెళ్ళడానికి మంగళవారం ఆమె తండ్రి రమణయ్య, ముగ్గురు గ్రామస్తులతో కలిసి రావడంతో బాలిక అంగీకారం మేరకు బాలిక శ్రీ కన్యను ఆమె తండ్రికి అప్పగించారు.శ్రీకన్యకు ఆశ్రయం కల్పించి ఆమెకు అండగా నిలిచిన వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కృష్ణవేణికి బాలిక తండ్రి రమణయ్య, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రవేట్ ఆసుపత్రిలో శిశువు మృతి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతపురం పట్టణంలోని ఖజా నగర్‌లో వుండు స్నేహలత ఆసుపత్రి ని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.యుగంధర్ మంగళవారం తనిఖీ చేయడం జరిగింది. నిన్నటి రోజున ఈ ఆసుపత్రికి డెలివరీ కోసం వచ్చిన గర్భిణీ మహిళా రేష్మ బాను కు జన్మించిన శిశువు మరణించడం జరిగింది. ఇందుకు సంబంధించి ఆ మహిళా బంధువులు శిశువు. మరణానికి ఆసుపత్రి డాక్టర్స్ నిర్లక్షమే కారణమని. మంగళవారం ఆసుపత్రి ముందు ధర్నా చేయడం జరిగింది. డియంహెఛ్ఓకి ఫిర్యాదు చేయడం చేత. డియం హెచ్ఓ తన సిబ్బందితో ఆసుపత్రికి చేరుకొని ఇరువర్గాలతో మాట్లాడి శిశు మరణానికి గల కారణాలు పై ఆరాతీయడం జరిగింది. ప్రాథమికంగా. బాధితులు తెలిపిన సమాచారం మేరకు డెలివరీ కోసం చేరిన మహిళను డ్యూటీ డాక్టర్ పరీక్షించ లేదని, సిజేరియన్ చేసే ముందు ఆమె తరపు వారికీ సమాచారం ఇవ్వలేదని కనీసం ఆ గర్భిణీ కి కూడా ముందుగా తెలపలేదని,సిజేరియన్‌కు ఆరోగ్యశ్రీలో ఉచితంగా చేయడానికి అవకాశం వున్నా డబ్బు కట్టించు కున్నారని తెలపడంతో డియంహెఛ్ఓ ఆసుపత్రి యజమాన్యము వారికీ షోకాజ్ నోటీసు ఇచ్చి 48గంటలు లోగ సంజాయిషీ కోరడం జరిగింది. అలాగే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి తనిఖీలో డెమో ఉమాపతి, డిప్యూటీ డెమో త్యాగరాజ్ , డిప్యూటీ హెఛ్ఈఓ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణ కేసులో 8 మంది అరెస్టు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : అనంతపురం జిల్లాలో సంచలనం రేకెత్తించిన కళ్యాణదుర్గం పట్టణంలో మొహరం వేడుకల సందర్భంగా చెలరేగిన ఘర్షణ కేసులో 8మందిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాసులు మంగళవారం విడుదల చేసిన ప్రకటన లో వెల్లడించారు. కళ్యాణదుర్గంలో ఆదివారం జరిగిన మొహరం వేడుకల్లో ఎస్సీ , ఎస్టీ యువకులు రెండు వర్గాలుగా చీలిపోయి రాళ్లు కట్టెలతో దాడులు చేసుకున్నారు.. దీనిపై జిల్లా ఎస్పీ సీరియస్ గా పరిగణించి ఏఆర్ ఎస్పి హనుమంతు, డిఎస్పి శ్రీనివాసులు నేతృత్వంలో పూర్తి విచారణ చేసి నిందితు లను గుర్తించి అరెస్టు చేశారు. భవిష్యత్తులో కళ్యాణదుర్గంలో ఎలాంటి గొడవలు సృష్టించినా,ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరిస్తామనిడిఎస్పి శ్రీనివాసులు హెచ్చరించారు. పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ కాలనీలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ శ్రీనివాసులు, సిఐ తేజోమూర్తి, ఎస్ఐ నాగ మధు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని సూచించారు.

ట్యాంకర్లు ద్వారా తాగునీరు సరఫరా

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రం కావడంతో మంగళవారం ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేసేందుకు సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ వన్నప్ప నీటి ట్యాంకర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో నీటి సమస్య తీవ్రం కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి. ఆదేశాలతో పట్టణంలోని ప్రజలకు నీటిని అందించేందుకు చేపట్టి నట్లు వారు తెలిపారు. పట్టణ ప్రజల కూడా వృధా చేయకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా అవుతున్న నీటిని సద్వినియోగం చేసుకోవా లన్నారు. గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్, వైసిపి నాయకులు బసవరాజు, వార్డ్ సభ్యులు వసికేరి మల్లికార్జున, వైయస్సార్ సిపి పార్టీ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్- డివిజన్ హౌసింగ్ డీఈఈగా రామమూర్తి

విశాలాంధ్ర - రాప్తాడు : అనంతపురం హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయ డిఈఈగా దేవరకొండ రామమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. డిఈ దేవరకొండ రామమూర్తి గత మూడేళ్లుగా రాప్తాడు మండల హౌసింగ్ ఏఈఈగా విధులు నిర్వర్తించారు. రాప్తాడు మండలంలో 16గ్రామ పంచాయతీల్లో మంజూరైన జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేసి ప్రభుత్వ లక్ష్యం నెరవేరదానికి తన వంతు కృషి చేశారు. గృహ నిర్మాణశాఖ జిల్లా అధికారులు దేవరకొండ రామమూర్తి డిఈఈ నియమించారు . ఆయన మాట్లాడుతూ అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాలకు డిఈఈ గా పని చేస్తూ ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణం పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయించి పేదలకు సొంతింటి కల నెరవేస్తామన్నారు రాప్తాడులో కార్యాలయంలో పలువురు సిబ్బంది సన్మానించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 02, ఆగస్టు 2023

సీఎం కు జిల్లేడు బండ ప్రాజెక్టు బాధితుల గోడు వినపడట్లేదా...?

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సీఎం జగన్మోహన్ రెడ్డికి జిల్లేడు బండ ప్రాజెక్టు నిర్వాసితుల గోడు మీరు పట్టించుకోరా అని సంబంధిత రైతుల తరఫున సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ముదిగుబ్బలోమంగళవారం ఒక ప్రకటనలో ముఖ్య మంత్రి. జగన్మోహన్ రెడ్డికి విన్నవించారు. ముదిగుబ్బకు నాలుగు కిలోమీటర్ల దూరంలో గుడ్డంపల్లి తండా గ్రామం వద్ద 2 1/2 టి ఎంసీల నీటి సామర్థ్యంతో ఎనిమిది కిలోమీటర్ల చుట్టుకొలత విస్తీర్ణంతో సుమారు 680 కోట్ల అంచనా వ్యయంతో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్టు వలన సుమారు 2500 ఎకరాల భూమి ముంపునకు గురవుతుండగా అందులో 1700 ఎకరాలు సారవంతమైన రైతుల వ్యవసాయ భూములు ఉన్నాయి అని చల్లా శ్రీనివా సులు తెలిపారు, ఇదిలా ఉండగా ఎక్కడైనా ప్రాజెక్టు గానీ రిజర్వాయర్లు కానీ నిర్మించాలి అనుకుంటే ముందుగా ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి సంబంధిత రైతుల అభిప్రాయాలు సేకరించి తద్వారా రైతులకు తగినంత పరిహారం చెల్లించిన తరువాత డ్యామ్ నిర్మాణ పనులు ప్రారంభించడం ఆనవాయితీ , కానీఈ ముఖ్యమంత్రి మీ ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా డ్యామ్ నిర్మాణ పనులు ప్రారంభించడం దారుణమని సిపిఐ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించి ఒకటిన్నర సంవత్సరం దాటిన నేటికీ బాధితరైతులకు పైసా కూడా ఇవ్వకుండా అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం బాధాకరం, ఈ పరిస్థితుల్లో డ్యామ్ నిర్మాణం ప్రారంభించినప్పటి నుంచి రైతులు తమకు పరిహారం ఇవ్వాలని తరచూ కలెక్టర్లకు, ఎమ్మెల్యే వద్దకు వెళ్లి మొరపెట్టుకుంటున్న ప్రయోజనం లేకుండా పోతుందని రైతులు లబోదిబోమం టున్నారని సిపిఐ నాయకులు తీవ్ర విచారణ వ్యక్తం చేశారు ,కనుక ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే చట్టబద్ధంగా నిర్ణయించిన ధరల ప్రకారం రైతులకు ఎకరాకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించడమే గాక డ్యామ్ సమీపం లోని గ్రామాల్లోని ప్రజలకు పునరావాసం కూడా కల్పించాలని సిపిఐ నాయకులు కోరారు, లేనిపక్షంలో త్వరలోనే సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో బాధిత రైతులతో కలిసి సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లేడు బండ ప్రాజెక్టు నిర్మాణపనులను నిలుపుదల చేసి పెద్ద ఎత్తున నిరంతర నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా సిపిఐ మండల నాయకులుచల్లా శ్రీనివాసులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు తిప్పయ్య, గుంజేపల్లి కృష్ణయ్య, శ్రీరాములు, కె, బాబు, తుమ్మల చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఇందిరా పార్క్ నుండి అంబేద్కర్ సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గురునాథ్ సర్కిల్ వరకు, ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని,గతంలో సీఎం ప్రతి పక్షంలో ఉన్నప్పుడు, కార్మికుల ఆందోళన కేంద్రాల వద్దకు వచ్చి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారని, వెంటనే ఈ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పిఎఫ్ సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల హెల్త్ అలవెన్స్ వెంటనే విడుదల చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాలప్ప, జిల్లా సహాయ కార్యదర్శి ఈరప్ప, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు జబివుల్లా, ఉపాధ్యక్షులు వక్రుద్దీన్,లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నవీన్, ఉపాధ్యక్షులు కుల్లాయప్ప, కిరణ్, బాలాజీ, వినోద్, మూర్తి, సహాయ కార్యదర్శులు బాలాజీ, వెంకటేష్, సంజీవప్ప తోపాటు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చండి

విశాలాంధ్ర - మడకశిర : ఎన్నో ఏళ్లుగా మురికి కంపును భరిస్తూ

ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాలను పాడు చేసుకుంటూ రాష్ట్రంలోని ప్రతి వాడలోనూ రోడ్లను,కాలువలను శుభ్రం చేస్తూ కనీస వేతనాలకు సైతం నోచుకోని మున్సిపల్ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా చేర్చాలని కమ్యూనిస్టు నాయకులు ఆర్.జి పవిత్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఐటియు ఆధ్వర్యంలో సిపిఐ ఇంచార్జ్ పవిత్ర,సిపిఎం కార్యదర్శి రామాంజనేయులు మున్సిపల్ కార్మికులతో కలిసి మంగళవారం స్థానిక పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయానికి తాళాలు వేశారు. మునిసిపల్ కార్మికులు పనిచేయకుండా ప్రభుత్వానికి ఎదురు తిరిగితే ఆంధ్ర ప్రదేశ్ మొత్తం కంపు రాష్ట్రంగా తయారవుతుందన్న విషయాన్ని ముఖ్యమంత్రి గ్రహించి వెంటనే వీరిని ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తిస్తూ జీవోజారీ చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా కమ్యూ నిస్టు పార్టీలు ఏకమై ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డగిస్తామని ఆర్.జి పవిత్ర హెచ్చరించారు.మున్సిపల్ కార్మికులను పట్టించుకున్న పాపా న పోలేదని సిపిఎం రామాంజనేయులు ప్రభుత్వ తీరుపై ధ్వజమె త్తారు. సిఐటియు నాయకులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో విద్యార్థిని మృతి

ఒక్కగానొక్క కుమార్తె మృతి చెందడంతో కొత్తపల్లిలో విషాదం

విశాలాంధ్ర-గోరంట్ల: విద్యుత్ షాక్ తో విద్యార్థిని మృతి చెందిన సంఘటన గోరంట్ల మండలంలో విషాదం నింపింది, మండలం లోని బి.కొత్తపల్లి గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి పుష్పలత ల దంపతుల ఒక్కగానొక్క కుమార్తె బాత్రూంలో విద్యుత్ షాక్ తో విడత జీవిగా పడి ఉండిన సంఘటన చూపరులను కంటతడి పెట్టించింది,సిఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి కుమార్తె నిఖితారెడ్డి (15) విద్యార్థిని గోరంట్ల పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడి యం పాఠశాల నందు 9వ తరగతి చదువుతోంది,అయితే ఆదివా రం బర్తడే కావడంతో రాత్రి బర్త్డే వేడుకల సందర్భం గా సోమవారం పాఠశాలకు వెళ్లలేకపోయింది,మంగళవారం పాఠశాలకు వెళ్లడానికి స్నానం చేయడానికి వెళ్ళింది,అయితే తండ్రి ఆ సమయంలో వ్యవ సాయ పనుల కోసం కూలీలను పిల్చడానికి సమీపంలోని తాండా లోకి వెళ్ళాడు, అయితే తల్లి పుష్పలత ఇంటిలో ఉంది, స్నానం చేయడానికి వెళ్లిన నిఖితారెడ్డికి విద్యుత్ షాక్ కొట్టడంతో అమ్మ అంటూ కేకలు వేయగా గడి పెట్టి ఉండడంతో ఆమె కేకలు వేసి చుట్టుప్రక్కల వారు వచ్చి తలుపు తీసేసరికే అప్పటికే మృతి చెందిగా పడి ఉండడంతో తల్లిదండ్రుల రోదన చూపరులను కంటతడి పెట్టించింది,ఒకదాని ఒక కుమార్తె విద్యుత్ షాక్‌తో మృతి చెందడం తో రోదించడం గ్రామంలో విషాదం నింపింది, సంఘటనపై సీఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో షాపు దగ్ధం

▶27 లక్షలు నష్టపోయిన బాధితుడు

▶ప్రభుత్వమే ఆదుకోవాలని వినతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయం, పిఆర్టి వీధిలో గల జి -9 మెన్స్ వేర్ అనే రెడీమేడ్ గుడ్డల షాపు సోమవారం రాత్రి 10-11 గంటల నడుమ విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పూర్తిగా దగ్ధమైంది. వివరాలు ఇలా ఉన్నాయి.. చెలిమి రంగనాథ్ అనే వ్యక్తి గత 12 సంవత్సరాలుగా రెడీమేడ్ గుడ్డల షాపుతో జీవనం కొనసాగించేవాడు. తెలిసిన, తెలియని చోట, బ్యాంకుల్లో కూడా దాదాపు 30 లక్షల వరకు అప్పు తెచ్చి, తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఉండేవాడు.దినసరి కృత్యం లో భాగంగా మంగళవారం రాత్రి అంగడికి బీగాలు వేసుకొని, సిద్దయ్యగుట్ట-నెహ్రూ నగర్ లో గల ఇంటికి వెళ్లిపోయాడు. తదుపరి గంట తర్వాత అతని షాపు పక్కన ఉన్నవారు పొగ మంటలు చూసి రంగనాథుకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించారు. తదుపరి ఫైర్ ఇంజన్ కూడా సమాచారం ఇవ్వడంతో, హుటా హుటిన ఫైర్ ఇంజన్ సిబ్బంది నీటితో పూర్తిగా మంటలను ఆర్పేశారు. కానీ అప్పటికే లక్షలు విలువైన రెడీమేడ్ దుస్తులు పూర్తిగా బూడిద అయిపోయాయి. బాధితుడు రంగనాథ్ కన్నీరు మున్నేరుగా విల పిస్తూ, అనుకోని సంఘటన వలన ఇంత నష్టం వాటిలిందని, నన్ను ప్రభుత్వమే ఆదుకోవాలని విన్నవించుకున్నారు.

బాబు ప్రాజెక్ట్ ల సందర్శనపై ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గనికి ప్రాజెక్టుల



సందర్శన ప్రజల యొక్క సమస్యలను తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడానికి మాజీ ముఖ్యమంత్రి, తెలుగదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు 3వ తేదీ జిల్లా పర్యటన నేపథ్యంలో గొల్లపల్లి రిజర్వాయర్ మరియు కియా పరిశ్రమను పరిశీలించనున్నారు. కావున మంగళవారం ఏర్పాట్లను పరిశీలించిన సత్యసాయి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారధి, మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత , రామ్మూర్తి, కేశవయ్య, సుధాకర్, తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై మాజీ ఎంపీ నిమ్మల ఫైర్

▶త్రాగు, సాగునీటి సమస్య పరిష్కారంలో ఎమ్మెల్యేకు అవగాహన లేదు

▶టిడిపి హయాంలోనే 15 కోట్లతో గోరంట్లకు త్రాగునీటి పథకం

▶వైసిపి హయాంలో మరుగున పడిన సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం

విశాలాంధ్ర - గోరంట్ల : త్రాగు సాగునీరు గోరంట్ల ప్రాంతానికి తీసుకురావడంలో పెనుకొండ శాసనసభ్యులు, మాజీ మంత్రి మాల గుండ్ల శంకరనారాయణ విఫలమయ్యారని కనీసం అవగాహన లేకుండా శాశ్వత త్రాగునీటి సమస్య పరిష్కరించడంలో కేవలం ధనార్జనకే ప్రయత్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ నిమ్మల కృష్ణప్ప మంగళవారం సాయంత్రం నిమ్మల స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఫైర్ అయ్యారు, అలాగే అభివృద్ధి చేయడంలో అవగాహన లేదని కేవలం కాలం గడుపుతున్నారని ఆరోపించారు, గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా గోరంట్ల ప్రాంతానికి 450 కోట్లతో చెరువులు నింపడానికి టిడిపి హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మ్యాప్ ను తయారు చేయించామని అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దానిని మరుగున పడేశారని తెలిపారు, చంద్రబాబు కృషితోనే పార్లపల్లి రిజర్వాయర్ ద్వారా గోరంట్ల పట్టణానికి 15 కోట్లతో 40 శాతం పైగా పైప్ లైన్ పనులు పూర్తి చేశామని అయితే దానిని కూడా నామమాత్రంగా పనులు పూర్తి చేసి కేవలం ప్రారంభించారు తప్ప, పూర్తిస్థాయిలో నీటి సరఫరా కాలేదన్నారు, కేవలం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే ఈ ప్రాంత త్రాగు సాగునీరు శాశ్వత పరిష్కారానికి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావడానికి సాధ్యమవుతుందని తెలిపారు, మూడవ తేదీ చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా గోరంట్ల పట్టణంలో వేలాది మంది రైతుల సమక్షంలో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడానికి ఈ ప్రాంతానికి చెరువుని నింపడానికి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని రైతులందరూ హాజరు కావాలని ఆయన కోరారు, ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, నిమ్మల తనయుడు నిమ్మల అంబరీష్, మాజీ వార్డు సభ్యులు నాగరాజు, మాజీ మండల కన్వీనర్ పుల్లేరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 1న కొత్త పింఛన్లు లేనట్లే...!

విశాలాంధ్ర - చిలమత్తూరు రూరల్ : మండల వ్యాప్తంగా దాదాపు 650 మంది పై దాకా కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి మరోసారి నిరాశ ఎదురుకానుంది. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి మరోసారి నిరాశ ఎదురుకానుంది. ఆరు నెలలకోసారి(జులై, జనవరి) కొత్త పింఛన్లు పంపిణీ చేస్తామన్న జగన్ ప్రభుత్వ ఆర్భాటపు ప్రకటన మళ్లీ వినిపించడం లేద, ఆగస్టు 1వ తేదీన ప్రారంభమయ్యే పంపిణీలోనూ వారికి సాయం అందే పరిస్థితి కనిపించడం లేదు. వాస్తవానికి జులై 1వ తేదీనే కొత్త పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంది. కానీ పాత పెన్షన్దారులకే మండలంలో అక్కడక్కడ 12 గంటల కావస్తున్నాను అందించలేదని విషయం తెలుస్తున్నది, పెన్షన్ విషయంపై కొత్త వారు ఆగస్టు 1వ తేదీనైనా ఇస్తారని దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు. గతేడాది నవంబర్ నుంచి జూన్ మధ్య దాదాపుగా 650 మందికిపైగానే దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులకు సంబంధించిన తనిఖీ ప్రక్రియనే ఇంకా లేదని తెలుస్తున్నది. కొంతమంది పింఛను కోసం దరఖాస్తు చేసుకుని 7 నెలలు దాటిపోవడంతో గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి సంక్షేమ కార్యదర్శుల్ని ఆరా తీస్తున్నారు. కొత్త పింఛన్ల పంపిణీపై తమకు కూడా సమాచారం లేదని అక్కడి అధికారులు వారిని తిప్పి పంపిస్తున్నారు. దీంతో వారు ఉసూర్ మనే ముఖంతో వస్తున్నారు. కొత్త పింఛన్ల పంపిణీపై జగన్ ప్రభుత్వం మొదటి నుంచీ చెప్పిన మాటపై నిలబడలేదు. అధికారం చేపట్టిన మొదట్లో నెల నెలా కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రకటించింది. కొన్ని నెలలపాటు అమలు చేసిన తర్వాత చేతులెత్తేసింది. ఆ తర్వాత ఆరు నెలలకొకసారి ఇస్తామంటూ ప్రకటించింది. గతేడాది కూడా జులైలో ఇవ్వాల్సిన కొత్త పింఛన్లను ఆగస్టు నెలలో ఇచ్చింది. ఇప్పుడా పరిస్థితీ కనిపించడం లేదు. కొత్త పింఛన్లకు సంబంధించిన గడువు దాటిపోయినా ఎప్పుడిస్తామనే దానిపై ప్రభుత్వం నుంచి కనీస ప్రకటన కూడా చేయకపోవడం విడ్డూరముగా ఉందని ప్రజల చర్చించుకుంటున్నారు.

సురక్షకు నీరాజనం

● అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమమే లక్ష్యంగా ఇంటింటికి ప్రభుత్వం

● జగనన్న సురక్షతో 11 రకాల ప్రభుత్వ సేవలు పొందుతున్న జనం

● సర్వీసు చార్జీలు లేకుండా ఉచిత సర్టిఫికెట్లు జారీ

● జిల్లాలో 4,80,439 పైగా సేవలు పొందిన ప్రజలు

● జిల్లాకు రాష్ట్రంలో మూడో స్థానం....జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

విశాలాంధ్ర బ్యూరో - శ్రీ సత్యసాయి : పింఛన్ కావాలనో 'చేయూత' ఇవ్వాలనో.'భరోసా' కల్పించాలనో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.అర్జీలు ఇవ్వాల్సిన పని కూడా తప్పింది.ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి సమస్య తెలుసుకుంటున్నారు. దరఖాస్తు పూర్తి చేసి, సచివాలయాల్లో అందజేసి, ప్రభుత్వ పథకాలకు అర్హత ఉంటే లబ్ధిదారుగా చేరుస్తున్నారు. అంతేకాకుండా పైసా ఖర్చు లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్నికి శ్రీ సత్య సాయి జిల్లా జిల్లాలో విశేష స్పందన లభిస్తోంది. సమిష్టి కృషితో విజయవంతం...జిల్లా కలెక్టర్....ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా పౌరసేవలన్నీ వేగవంతంగా అందిస్తున్నాం. శాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం మంచి చేస్తోంది. అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ 'జగనన్న సురక్ష' ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టుతున్నాం. దేశంలో ఎక్కడాలేని విధంగా వినూత్నంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వెళ్లి సుమస్యలే మైనా ఉంటే తెలుసుకుని పరిష్కారం చూపించడం జరిగిందని తెలిపారు.

ప్రోత్సాహంతోనే ర్యాంకు సాధించాను

విశాలాంధ్ర - ధర్మవరం : ఎండి. పాతాలజి ఆంధ్ర ప్రదేశ్ లోనే స్టేట్ సెకండ్

ర్యాంకు సాధించడం అందరి ప్రోత్సాహంతోనే జరిగింది అని ధర్మవరానికి చెందిన అంబటి త్రిలోక్నాథ్ కుమార్తె అంబటి త్రిలోక్ గాయత్రీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగళ వారం గాయత్రి విలేకరులతో మాట్లాడుతూ తిరుపతిలోని వెంకటేశ్వర మెడికల్ కాలేజ్ (రుయా హాస్పిటల్) ఎండి కోర్సులు మూడు సంవత్సరాలుగా (2020-23) కొనసాగించానని తెలిపారు. ఈరిజల్ట్ సోమవారం రాత్రి వెబ్సైట్లో విడుదల చేశారని, అనంతరం తన ర్యాంకు చూసి, నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. ఈ ర్యాంకును తాను ఊహించలేదని తెలిపారు.చిన్న వయసు నుంచే నాన్న అంబటి త్రిలోక్ నాథ్, తల్లి అంబటి వనిత తన చదువు పట్ల ప్రోత్సహించారని తెలిపారు. వివాహం అనంతరం తన చదువును వెన్నంటే ఉండి భర్త వెంకట వినీత్-(డాక్టర్ జనరల్ సర్జన్-మంగళగిరి-ఏఐఐఎంఎస్) ప్రోత్సహించి ఇంతటి స్థాయిని తెప్పించడం నాకెంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా మా కాలేజీ ప్రొఫెసర్ ఎప్పటికప్పుడు నా చదువుకు వెన్నంటే ఉంటూ, ప్రతి సమస్యను, అనుమానాలను నివృత్తి చేయడం వల్లనే ఇంతటి ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో తాను సమాజంలో సేవా కార్యక్రమాలను చేస్తానని, వైద్య వృత్తికి మంచి గుర్తింపు తెస్తానని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తదుపరి తల్లిదండ్రులు మాట్లాడుతూ తన కుమార్తె చిన్నప్పటినుండి చదువు పట్ల ఎంతో ఆసక్తిగా ఉండేదని, పట్టుదల, లక్ష్యంతోనే స్టేట్లో సెకండ్ ర్యాంక్ రావడం, ధర్మవరం నకు మంచి గుర్తింపు తేవడం మాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు కుమార్తెకు స్వీటును తినిపించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతి ఒక్కరికి ఓటర్ కార్డు



విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఒక్కరికి ఓటర్ కార్డ్ గుర్తింపు కార్డు ఉండేలా తగిన చర్యలు తీసుకుంటామని, ఓటర్ సర్వే కార్యక్రమం విజయవంతం అయ్యేలా వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని స్థానిక తాసిల్దార్ యుగేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం తాహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమావేశమును నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటా ఓటర్ సర్వే కార్యక్రమంపై సమీక్ష తోపాటు ప్రగతి వివరాలను రాజకీయ పార్టీ నాయకులకు తాసిల్దార్ వివరించారు. సమావేశంలో రాజకీయ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఓటర్ సర్వే కార్యక్రమానికి రాజకీయ పార్టీ పరంగా సహాయ సహకారాల అందిస్తున్నామని, కానీ కుటుంబంలో వివాహం అయిన వారిని తొలగించడం లేదని, ఆ విషయంపై త్వరగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు కోరారు. స్పందించిన తాసిల్దార్ మాట్లాడుతూ వివాహం అయినవారి జాబితాను సేకరించి నోటీసులు ఇచ్చి, డబుల్ ఎంట్రీలు లేకుండా సజావుగా నిర్వహిస్తామని సమాధానం చెప్పారు. నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో31/7/2023 నాటికి 8,890 ఇళ్లను బిఎల్ఓ, బిఎల్ఏ ద్వారా సర్వే నిర్వహించామని, ఇందులో 19,678 మంది ఓటర్లను విచారణ సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందులో 365 మంది నూతన ఓటర్లుగా,45 తొలగింపులుగా,496 సవరణలు బదిలీలుగా చేయడం జరిగిందన్నారు. ఈ సర్వే నిర్వాహణ కార్యక్రమం ఈనెల 20వ తేదీ వరకు పగడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తాసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి, సిబ్బంది రాజకుమార్, బిజెపి, టిడిపి, టిడిపి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెన్షన్ కోసం కన్నీరు పెట్టుకున్న హిజ్రా

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల పరిధిలోని పుట్లవాండ్లపల్లి గ్రామనికి చెందిన రమ్య అను హిజ్రా మంగళవారం బెంగళూరులో తన తండ్రి హార్ట్ పేషెంట్ అని తనని ఒంటరిగా వదిలి వచ్చానని నా పెన్షన్ నాకు ఇవ్వమని ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సంబంధిత వాలంటీర్, పంచాయితీ సెక్రెటరీ దగ్గరకు వెళ్లి అడగగా వారు సర్వర్ రాలేదని, నీకు ఒక్కదానికే ప్రత్యేకంగా సర్వర్ వేయించాలా అని, సర్వర్ వచ్చేదాకా ఆగు లేకపోతే పో అని అంటున్నారని, తన తండ్రి ఆరోగ్య పరిస్థితి గురించి వారికి వివరించిన నాపై కనికరం చూపలేదని ఆమె కన్నీరు, మున్నీరు అయ్యింది. అమడగూరు ఎస్.సి. మాల కాలనీకి చెందిన సలాది వేమన్న పెన్షన్ దారుడు మాట్లాడుతూ నా పెన్షన్ కోసం సంబంధిత వాలంటీర్ అయిన వల్లె మణికంత వద్దకు నాలుగు సార్లు తిరిగిన అతను మాత్రం పెన్షన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని, మాకు ప్రతి నెల సమయానికి పెన్షన్ ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, నాలాంటి పెన్షన్ దారులను తన ఇంటి చుట్టూ తిప్పుకుంటున్నాడని, చదువు రాని మాకు ప్రభుత్వ పథకాలు ఏవి తెలియజేయడం లేదని, జగనన్న చేదోడు పథకాన్ని తన పరిధిలోని నిజమైన టైలర్లకు అందజేయకుండ, అవకతవకలకు పాల్పడి తన స్వార్థం కోసం తనకు, తన కుటుంబ సభ్యులకు ఎలాంటి టైలరింగ్ లో అర్హత లేకున్నా మూడు పేర్ల మీద అక్షరాల 30 వేల రూపాయలు తీసుకున్నాడని, తన పరిధిలోని 50 కుటుంబాల పట్ల ప్రభుత్వ పథకాలను తెలియజేయడంలో గాని, అందజేయడంలోగాని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, నా పరిధిలో కేవలం 10 కుటుంబాలు ఉన్న చాలు నా జీతం నాకు వస్తుందని, ఇష్టమైనవారు ఉండనని లేకపోతే వేరే వాలంటీర్ లాగిన్ లోకి మారిపోండి అంటున్నాడని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వాలంటీర్ ని మార్పిడి చేయాలని అధికారులను కోరారు.

నేడు చంద్రబాబు బత్తలపల్లికి రాక

విశాలాంధ్ర-బత్తలపల్లి: తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు నేడు(బుధవారం) బత్తలపల్లికి వస్తు న్నారని బాబు పర్యటన జయప్రదం చేయాలని మండల కన్వీనర్ నారాయణరెడ్డి కోరారు.మంగళవారం ఆయన స్థానిక తెదేపా కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో సాగు,తాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న వాటిని పరిశీలించడానికి వస్తున్నారని పర్యటనలో భాగంగా బుధవారం సాయంకాలం మండలంలోని తెదేపా కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మణిపూర్ సీఎం ను భర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల మణిపూర్లో మహిళలపై అక్కడున్న ప్రజలపై జరుగుతున్న హింసకు నిరసనగా మంగళవారం సిఐటి యు తో పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో చేనేత కార్మిక సంఘం, రైతు సంఘం,ఐద్వా మహిళా సంఘం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఉద్యోగ కార్మిక ప్రజా సంఘాలతో కలిసి స్థానిక సిఐటియు కార్యాలయము నుండి కళాజ్యోతి,కాలేజ్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీకి సిఐటియు మండల కార్యదర్శి అయుబ్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ఐద్వా అధ్యక్షురాలు కామ్రేడ్ దిల్షాద్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న,సిపిఎం పట్టణ కార్యదర్శి నామాల నాగార్జు న మాట్లాడుతూ అంతులేని ఆకృత్యాలకు మణిపూర్ రాష్ట్రం కేంద్రం గా మారిందని అక్కడి మహిళల కన్నీటి కథలు, డబుల్ ఇంజన్ సర్కార్ వైఫల్యం కుతంత్రాలను ఎత్తిచూపుతున్నాయని తెలిపారు. డబులు ఇంజన్ సర్కార్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్ కాన్, ఎస్బైట్ భాష, ఖాసిం వలి, బాలాజీ, సే, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకు రాళ్లు.. చంద్రకళ, పోతక్క, డీనా, భువన, అరుణ, మాంచాలి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు బాబు, చెన్నకేశవులు, వెంకటేష్, ప్రసాద్, నరసింహ, ముత్యాలు, విద్యుత్ మీటర్ రీడర్స్ నాయకులు దస్తగిరి, కిరణ్ కుమార్, టాటా ఏసీ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, కుళ్లాయప్ప, ముస్తఫా, మురళి, రమేష్, సయ్యద్, చంద్ర, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 24వ వార్డు పార్థసారధి నగర్ కు చెందిన నారాయణస్వామి, హేమావళి దంపతుల కుమార్తె విమల గత కొన్ని నెలలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఉంది. సమాచారం అందుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి మంగళవారం వారి ఇంటి కి స్వయంగా వెళ్లి,తన వంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ముమ్ముందు కూడా దాతల ద్వారా మరింత సహాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇలాంటి బాధితులని పట్టణములోని దాతలు ఎంతైనా ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం కుటుంబ సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నివాళులు అర్పించిన నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ ముఖ్య అభిమాని అప్ప స్వామి తండ్రి వెంకటయ్య మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసు కున్న గోనుగుంట్ల సూర్యనారాయణ అత్యవసరమైన పనులకు వెళ్లడంతో, బిజెపి నాయకులు అయిన రూరల్ మండల కన్వీనర్ అరవింద్ రెడ్డి, గంటాపురం ఈశ్వరయ్య, ఈశ్వర్ రెడ్డి, రామలింగం తదితరులు ఏలుకుంట గ్రామానికి చేరుకొని, పూలమా తో పుష్పాంజలి ఘటించి,నివాళులు అర్పించారు. వెంకటయ్య మృతి కుటుంబానికి పార్టీకి తీరని లోటు అని బిజెపి నాయకులు తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

ఫ్లోరోసిస్ వ్యాధిపట్ల జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఫ్లోరోసిస్ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని



మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పుష్పలత డాక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని దర్శనమల ప్రైమరీ హెల్త్ సెంటర్లో జాతీయ ఫ్లోరోసిస్ నివారణ కార్యక్రమంలో భాగంగా ఫ్లోరోసిస్ బాధితులకు రిహాబి లిటేషన్ ఎయిడ్స్ (పునరా వాసం) పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఫ్లోరోసిస్ ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడే సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.సర్వే నిర్వహించి తదుపరి పాఠశాలలోను, ఇంటింటికి సర్వే నిర్వహించడం జరుగుతుం దన్నారు. అవసరమైన వారికి పునరావాస సహాయక చర్యలను చేపట్టి అందులో భాగంగా 15 నడుము బెల్టులు 5 మెడ బెల్టులు అందించడం జరిగిందన్నారు.క్లోరైడ్ నివారణకు సంబంధించిన ఆహార పదార్థములు ఏమి తీసుకోవాలో అందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కళావతి, ఎంపీహెచ్వో శివయ్య తదితరులు పాల్గొన్నారు.